400 మిస్సింగ్ కేసుల విశ్లేషణ..!

అయినా.. లభించని ఆచూకీ ● మిస్టరీగా మారిన ఓఆర్ఆర్ మృతదేహం కేసు

సిటీబ్యూరో, జనవరి 21 (నమస్తే తెలంగాణ): ఔటర్ కింద ఆదిబట్ల పోలీసులకు లభించిన గుర్తు తెలియని మృతదేహానికి సంబంధించిన వివరాలు ఐదు రోజులు గడుస్తున్న లభించకపోవడంతో ఈ కేసు మిస్టరీగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన సుమారు 400 మిస్సింగ్ కేసులను పోలీసులు విశ్లేషించారు. గత మంగళవారం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ కింద చేతులు, కాళ్లు కట్టేసి గోనె సంచిలో మూట కట్టి, కుళ్లిన స్థితిలో ఉన్న ఒక మృతదేహాన్ని పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఎక్కడో హత్య చేసి.. అక్కడ పడేసి వెళ్లిన హంతకులు పక్కా ప్లాన్‌తోనే చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఓఆర్ఆర్‌పై సీసీ కెమెరాలకు చిక్కని చోటును హంతకులు ఎంచుకున్నారని పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద చిన్న ఆధారం కూడా లభించకుండా నిందితులు జాగ్రత్త పడ్డారు. దీంతో ఈ కేసు చిక్కుముడి వీడటం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే మృతుడు ఎవరనే విషయాన్ని గుర్తించేందుకు పోలీసులు భిన్న కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు మిస్టరీని ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేఎస్ రావు తెలిపారు.

రాం కీ నామ్ ఫిలిం ప్రదర్శించిన నలుగురి అరెస్టు

నేరేడ్‌మెట్, జనవరి 21: రాం కీ నామ్ ఫిలిం ప్రదర్శించిన నలుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం.. ఆనంద్‌బాగ్‌కు చెందిన రుత్విక్ శనివారం రాత్రి డిఫెన్స్ కాలనీలోని మేర్లి జాయింట్ బిస్ట్రో రెస్టారెంట్‌కు వెళ్లాడు. అప్పటికే ఆ రెస్టారెంట్‌లో రాం కీ నామ్ ఫిలిం ప్రదర్శిస్తున్నారు. ఫిలిం చూసిన రుత్విక్.. అందులోని పాత్రలు హిందువుల మనోభావాలు దెబ్బతినే మాదిరిగా ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, సంఘటన స్థలానికి వచ్చి ఫిలిం ప్రదర్శించిన బేగంపేటకు చెందిన ఆనంద్‌సింగ్(45), శాంతశ్రీరాం శాటిలైట్ టౌన్‌షిప్ మేడ్చల్ రోడ్డుకు చెందిన పరాగ్ వర్మ(41), ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన సూరజ్‌రాజ్ గౌడ్(28), సౌమితరెడ్డి (29)ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి: ఆర్.కృష్ణయ్య

కాచిగూడ, జనవరి 21: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలో నిర్వహించిన ఓ సమావేశంలో వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. బీసీల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 5,6 తేదీల్లో 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని వేలాది మంది బీసీలతో చేపట్టి పార్లమెంట్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో సుందరయ్య, నీల వెంకటేశ్, సుధాకర్, రాజ్‌కుమార్, నంద గోపాల్, కృష్ణయాదవ్, రాందేవ్, ఉదయ్, రాజేందర్, వాసిరెడ్డి, జయంతిగౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీయులకు పాస్‌పోర్టు

వీసాలపై ట్రై కమిషనరేట్ పోలీసుల ఫోకస్

● గతంలో అరెస్టయిన ముఠాలపై ఆరా
● నకిలీ సర్టిఫికెట్లతో ఆధార్, ఓటర్ కార్డులు తీసుకున్నదెందరు..?

సిటీబ్యూరో, జనవరి 21(నమస్తే తెలంగాణ): నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విదేశీయులకు పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పిస్తూ దేశం దాటిస్తున్న ముఠాను సీఐడీ పోలీసులు అరెస్టు చేయడంతో.. ఈ ఘటన ఇప్పుడు హైదరాబాద్‌లోనూ సంచలనంగా మారింది. ట్రై పోలీసు కమిషనరేట్ పోలీసులు ఇలాంటి ముఠాలను అప్పుడప్పుడు అరెస్టు చేస్తూ వస్తున్నారు. తాజాగా.. సీఐడీ అరెస్టు చేసిన ముఠాలకు.. హైదరాబాద్‌లో గతంలో అరెస్టయిన ముఠాల్లోని ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయా..? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇద్దరు ఎస్సీ అధికారులను సైతం సీఐడీ అరెస్టు చేసింది. పాస్‌పోర్టు దరఖాస్తుల వెరిఫికేషన్ అంశంలో ఎస్సీదే కీలక పాత్ర. పాస్‌పోర్టు దరఖాస్తుదారుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి, అవి నిజమని ధ్రువీకరించిన తర్వాతే ఎస్సీ రిపోర్టు చేస్తుంది. పదేండ్ల కిందట ఎస్సీలో ఇష్టానుసారంగా కొనసాగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసి, పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లో పారదర్శకతను తీసుకొచ్చారు. ఇదిలా ఉండగా.. పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లో ఎక్కడైనా తప్పు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటూ వచ్చారు. హైదరాబాద్‌లో ఈజీ కాదని, నకిలీ ముఠాలు జిల్లాలకు విస్తరించాయి. అయితే, విదేశీయులకు పాస్‌పోర్టులు, వీసాలే కాదు, ఆధార్, ఓటర్ ఐడీ కార్డులు కూడా చాలా మందికి చేరాయి.

ఆధార్, ఓటర్ కార్డులపై దృష్టి ..!

మయన్మార్, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడి మన దేశంలోకి వస్తున్న వారి సంఖ్య తగ్గడం లేదు. తాజాగా.. మయన్మార్ సైన్యం కూడా అడ్డదారిలో మన దేశంలోకి చొరబడింది. నిరాశ్రయులుగా కొందరు, అడ్డదారిలో మరికొందరు దేశంలోకి చొరబడుతున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చొరబాట్లను అడ్డుకోలేక పోతోంది. దేశంలోకి చొరబడిన విదేశీయులు వివిధ మార్గాల్లో వచ్చి.. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో నివాసముంటున్నారు. ఇలాంటి వారిని ఏజెంట్లు కలిసి.. ఇక్కడే పుట్టినట్లు జనన ధ్రువీకరణ పత్రాన్ని తయారు చేస్తున్నారు. ఆ తర్వాత ఇక్కడే చదివినట్లు నకిలీ విద్యా సర్టిఫికెట్లు సృష్టించి, ఆ నకిలీ సర్టిఫికెట్‌తో ఆధార్ కార్డును పొందుతున్నారు. ఆధార్, ఓటర్ కార్డు పొందిన తర్వాత ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. గతంలో నకిలీ సర్టిఫికెట్లతో విదేశీయులకు పెండ్లీలు చేయడం, విదేశీయులకు నకిలీ పాస్‌పోర్టులు తయారు చేసి ఇవ్వడం వంటి ఘటనలు కూడా జరిగాయి. ఈ క్రమంలోనే ట్రై పోలీస్ కమిషనరేట్ పోలీసులు విదేశీయుల కోసం నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి.. వాటి ఆధారంగా పాస్‌పోర్టు, వీసాలను ఇప్పిస్తున్న ముఠాలపై నిఘా పెంచారు.

ఫిలింనగర్‌లో టీజింగ్

అడ్డుకున్న యువకుడిపై దాడి

బంజారాహిల్స్, జనవరి 21: ఫాస్ట్‌ఫుడ్ తినేందుకు వచ్చిన యువతులను టీజింగ్ చేయడంతో పాటు అడ్డుకునేందుకు ప్రయత్నించిన స్నేహితుడిపై దాడికి పాల్పడిన యువకులను ఫిలింనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. హిమాయత్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్న యువతి తన స్నేహితురాలితో పాటు షేక్‌పేటకు చెందిన జఫ్రాన్ అనే యువకుడు కలిసి శనివారం రాత్రి ఫిలింనగర్‌కు వచ్చారు. మాగంటి కాలనీ సమీపంలో రాత్రి 11.30 సమయంలో ఫాస్ట్‌ఫుడ్ తింటున్నారు. అక్కడికి వచ్చిన మాగంటి కాలనీకి చెందిన ముగ్గురు యువకులు ఫాస్ట్‌ఫుడ్ తింటున్న యువతులతో అసభ్యంగా సైగలు చేయడంతో పాటు టీజింగ్ చేశారు. దీంతో వారివెంట ఉన్న జఫ్రాన్ అడ్డుకోవడంతో ముగ్గురు కలిసి అతడిపై దాడి చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. సమీపంలోని కాలనీ నుంచి మరికొంత మంది వచ్చి మరోసారి జఫ్రాన్‌పై దాడి చేయడంతో స్థానికులు ఫిలింనగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి నిందితులు పారిపోయారు. ఈ ఘటనపై బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదుతో ఐపీసీ 354 (డి), 323 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

వృద్ధురాలి నుంచి వివరాలను తెలుసుకుంటున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చిక్కడపల్లి, జనవరి 21: చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఆదివారం ఓ వృద్ధురాలు తిరుగుతుండగా పెట్రోలింగ్ సిబ్బంది గమనించి పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఇన్‌స్పెక్టర్ ఆమెను ఆప్యాయంగా పలకరించి కూర్చోబెట్టి.. భోజనం పెట్టించారు. ఆమె పేరు.. వివరాలు తెలుసుకున్నారు. వృద్ధురాలి పేరు నర్సమ్మ, భర్త వెంకటయ్య, కొత్త గూడెం వాసిగా గుర్తించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను పలువురు అభినందించారు. వృద్ధురాలి ఆచూకీ తెలిసిన వారు ఫోన్ నంబర్ 87126 60160లో సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

నగరంలో ధ్వజాజీ ఆనంద్ ఉత్సవ్

సిటీబ్యూరో, జనవరి 21(నమస్తే తెలంగాణ) : శ్రీనాథ్ ధ్వజాజీ ఆరోహణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 28 వరకు ధ్వజాజీ ఆనంద్ ఉత్సవ్ కార్యక్రమాలు జరగనున్నాయి. నెక్లెస్ రోడ్డులోని జల విహార్‌లో మూడ్రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తకావిష్కరణ, ఆనంద్ ఉత్సవ్ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మంగళవారం జరిగే మీడియా సమావేశంలో సహా సమితి అగ్రసభ్యులు లక్ష్మీదాస్ ఆర్ షా, మేనేజింగ్ ట్రస్టీ రూపేష్ వైషా, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ అమిత్ షా, డిప్యూటీ మేనేజింగ్ ట్రస్టీ చైతన్య కుమార్, కో ఆర్డినేటర్ రోమిత్ షా తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.

పతంగి విషయంలో వివాదం..

కత్తితో బెదిరింపులు

బంజారాహిల్స్, జనవరి 21: పతంగి ఎగురవేస్తున్న సమయంలో మాంజాను లాగడంతో కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో తలెత్తిన వివాదం గొడవకు దారి తీసింది. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట సమీపంలోని ఆదిత్య కాలనీలో నివాసముంటున్న మహ్మద్ యాసిన్ ఈ నెల 19న సాయంత్రం పతంగి ఎగుర వేస్తున్న సమయంలో మాంజా కరెంట్ తీగకు చుట్టుకుంది. దాన్ని గట్టిగా లాగడంతో షార్ట్ సర్క్యూట్ కావడంతో కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పెద్ద శబ్దంతో ఫీజు పోయింది. దీంతో కాలనీ సెక్రటరీ మహ్మద్ నజిముద్దీన్ అక్కడికి చేరుకుని మందలించారు. కరెంట్ తీగలు ఉన్నప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి కదా.. అని హితవు పలికాడు. దీంతో కక్ష పెంచుకున్న మహ్మద్ యాసిన్ మరుసటి రోజు రాత్రి వచ్చి గొడవకు దిగాడు. తనతో పాటు తెచ్చుకున్న కత్తిని చూపిస్తూ అంతుచూస్తానంటూ హెచ్చరించారు. ఆదివారం బాధితుడు నజిముద్దీన్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 448, 504, 506, 290 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డీసీఎం వ్యాన్ ఢీకొని మృతి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21: డీసీఎం వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటీ కారిడార్ ఇన్స్పెక్టర్ బి.రాజు కథనం ప్రకారం.. వెంకటాపూర్ రోడ్డు అనురాగ్ యూనివర్సిటీ సమీపంలో శనివారం రాత్రి గుర్తు తెలియని ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియరాలేదని ఇన్స్పెక్టర్ తెలిపారు.

శతాధిక వృద్ధుడి మెదడుకు..

24 గంటల్లో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు

పూర్తిగా కోలుకుని డిశ్చార్జి అయిన వృద్ధుడు

రెండు శస్త్రచికిత్సల తరువాత కోలుకుంటున్న వృద్ధుడు

అమీర్‌పేట, జనవరి 21 : ఇంట్లో జారి పడటంతో తలకు గాయమై.. మెదడులోని రక్తం గడ్డకట్టిన వందేళ్ల వృద్ధుడికి అత్యంత క్లిష్టమైన రెండు ఆపరేషన్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. రోగి కోలుకుని.. డిశ్చార్జి అవుతున్నాడని ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. డాక్టర్ల కథనం ప్రకారం.. నగరానికి చెందిన వందేళ్ల వృద్ధుడు ఇటీవల తన ఇంట్లో జారి పడటంతో తలకు బలమైన గాయమైంది. మెదడులో రక్తం గడ్డ కట్టింది. ఈ పరిస్థితుల్లో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి వచ్చిన వృద్ధుడికి వైద్యులు వెంటనే పరీక్షలు నిర్వహించగా, హైపర్‌టెన్షన్, డయాబెటీస్, డెనోవో హైపోథైరాయిడిజంతో బాధ పడుతున్నట్టు తేలింది. అత్యంత క్లిష్టమైన ఈ పరిస్థితిని డాక్టర్ మురళీ కృష్ణ వైద్య బృందం క్రానియోటమీ, ఎవాక్యుయేషన్ ఆఫ్ క్లాట్ అనే శస్త్ర చికిత్స విధానంలో పూర్తి చేసి.. మెదడు కవాట్లు, బ్లడ్ క్లాట్‌ను తొలగించారు. 24 గంటలు ఐసీయూలో చికిత్స పొందాడు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న దశలో ధైర్యం చేసిన వైద్యులు డికంప్రెసివ్ క్రానియోక్టమి విధానంలో మరో శస్త్ర చికిత్సను చేసి, విజయవంతం చేశారు. రోగి త్వరగా కోలుకోవడంతో ఆదివారం డిశ్చార్జి చేశామని డాక్టర్ మురళీ కృష్ణ తెలిపారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఏడీజీపీ షిఖా గోయెల్

సై వాకథాన్

ఖైరతాబాద్, జనవరి 21: ఆడ పిల్లలకు అండగా నిలుద్దామంటూ.. వారి విద్య, సాధికారత కోసం చైల్డ్ రైట్స్ అండ్ యూ (సై) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ స్టేషన్ వద్ద 'ఎంపవర్ హర్' పేరుతో ఆదివారం వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌ను షీటీమ్స్ ఏడీజీపీ షిఖా గోయెల్, ప్రొడ్యూసర్, కాస్ట్యూమ్స్ డిజైనర్ శ్రావ్య వర్మ, సై సౌత్ డైరెక్టర్ జాన్ రాబర్ట్స్, తెలంగాణ, ఏపీ హెడ్ చెన్నయ్య, మేనేజర్ డాక్టర్ సన్నాకి ముస్సు కలిసి ప్రారంభించారు. షిఖా గోయెల్ మాట్లాడుతూ.. ఆడపిల్లల రక్షణ, సాధికారత కోసం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో స్త్రీల రక్షణ కోసం పోలీసు శాఖ పకడ్బందీగా పనిచేస్తున్నదని, షీటీమ్స్ అండగా నిలుస్తున్నదన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో భరోసా కేంద్రాల నిర్వహణను సుప్రీం కోర్టు అభినందించిందని పేర్కొన్నారు. గృహహింస బాధితుల కోసం 278 కేంద్రాలను ఏర్పాటు చేశామని, పనిచేసే చోట జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు సాహస్ పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సైబర్‌క్రైమ్‌పై సుమారు పది వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇచ్చి వారిని అంబాసిడర్‌గా తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రసన్న లక్ష్మి, ఇన్‌స్పెక్టర్లు ధనలక్ష్మి, శేఖర్ రెడ్డి, సై ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యుత్ కాంతుల్లో కాచిగూడ రైల్వే స్టేషన్

నగరం..రామనామం..!

సిటీబ్యూరో, జనవరి 21 (నమస్తే తెలంగాణ): నగరంలో శ్రీరామ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అయోధ్యలో నేడు రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఉండటంతో నగరంలో రాముడి నామ జపం హోరెత్తింది. అందులో భాగంగానే కొందరు రామ భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా మరికొందరు విభిన్న రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కోఠిలో శ్రీరాముల వారికి ప్రత్యేక పూజలు, ఎల్ ఈడీ ప్రదర్శన, అన్న ప్రసాద వితరణ, సాయంత్రం దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరుకానున్నారని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రిబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రః శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339. NT-319803-All

★శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్ ★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్, వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్రః 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తిగల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్రః ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

PLOT FOR SALE

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Chegunta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్రః 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్రః 9666554948. NT-313197

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319418-All

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రః 9392663777, 9246663777, 9290003999. NT-313878

LOST

★Lost Passport Notice: Lost passport belonging to Apsar Jahan Shaik, passport number V4974128. Last seen at Janapriya Utopia, Athapur on 31/12/2023. If found, please contact 7842387161. NT-45971

★I, SMT MADIGELA KALAMMA W/o. M.Venkataiah, R/o. H.No:1-26, Peddatupra (V), Shamshabad (M), R.R DIST, T.S-509325. That I have LOST Regd. SALE DEEDS (1) No. 5870/2004 Dated 08-09-2004, (2) No. 1194/2004 Dated 23-02-2004 Regd. at SRO Shadnagar, LOST on dated 20-01-2024, at ROYAL JUICE CENTER at DAIRY FARM X ROAD area, if any found please call: 9059008832. NT-311059

CHANGE OF NAME

★I, V.BHAGYA LAXMI D/o V.Yadagiri born on 16-11-1976, R/o. 13-27/1, Siddanthi. Shamshabad, Hyd have changed my name after marriage to PEDDAGANDU VASAVI vide affidavit dated 10-10-2023 at Shamshabad, Hyderabad. NT-45964

★I, KONDA VIJAY KUMAR S/o. KONDA RAMESH, R/o.H.No. 3-67/1/9, Gangaram, Chandanagar. I Changed My Son Name From KONDA SHREYANS TO KONDA SHREYANSH As Per Aadhar. NT-319810

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/- Call: 9848077857

ఆర్టీసీ క్రాస్ రోడ్ : 9182777202 | జీడిమెట్ల, పైపాలెం : 9182777126 | బోరబండ : 9182777805
మాసాబ్‌ట్యాంక్, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, బడంగ్‌పేట : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)

రంగారెడ్డి (వెస్ట్) శాఖ

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద నోటీసు

Ref.No.AFC/Sarfaesi Act Notice/Rule 8(6)/ 2023-24/ తేది : 20.01.2024

దిగువ వారికి,

రుణగ్రహీత : M/s. నవనిధి ఎలక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్, R/o. ఇం.నం. 2-2-1144/25/A/1, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044.

డైరెక్టర్లు/హామీదారులు: i) శ్రీమతి సోహెచ్. సునీత , భర్త సిహెచ్. అన్నపూర్ణయ్య, R/o. 2-2-1137/4/A, న్యూ రామాలయం వీధి, మదర్ డెయిరీ ఎదురుగా, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044. **ii) శ్రీమతి ఎం. శ్రీనిధి,** R/o. ఇం.నం. 2-2-1144/25/A/1, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044.

డియర్ సర్/ మేడమ్,

**విషయం: M/s. నవనిధి ఎలక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్ రుణ ఖాతాలో బక